# ఆధునిక నీతి కథలు



## తాళ్లూరు నాగేశ్వరరావు

ఆనందరావూ, అయోమయరావూ— ఇద్దరూ డైరెక్టర్ అఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ ఆఫీసులో ఒకే సెక్షన్‌లో పదేళ్లుగా ఎల్‌డిసిలుగా పనిచేస్తున్నారు. మనస్సుకు సంతోషం కలగడానికి అహర్నిశలూ తనకు తానే స్వర్గాన్ని సృష్టించుకొనే వ్యక్తి ఆనందరావు. మనస్సుకు సంతృప్తి కలగడానికి ఎల్లప్పుడూ తనకు తానే పని కల్పించుకొనే మనిషి అయోమయరావు. ఇద్దరూ స్నేహితులు. ఒకరి సీటు పక్కనే మరొకరిది. అయితే ఆనందరావు సీట్లో అతి అరుదుగా వుంటాడు. అయోమయరావు సీటు వొదిలి ఎప్పుడోగానీ పోడు.

ఆనందరావు బ్రతుక్కి పాఠాలు నేర్పే వ్యక్తి. అయోమయరావు బ్రతుకునుంచి పాఠాలు నేర్చుకొనే మనిషి.

ఆనందరావు అఫీసుకు అరగంట ఆలస్యంగా వస్తాడు. రావటంతోనే సెక్షన్ ఆఫీసరుకు సూర్యోదయమైనంత సవినయంగా నమస్కారం చేసి, రిజిస్టరులో సంతకం పెట్టి, 'ఛాయ్' తాగటానికి బయటి కెళతాడు. పాన్ నములుతూ పదకొండూ ముప్పావుకు సీట్లోకొస్తాడు. ఆపైన అరగంట కూర్చుని, 'లంచ్ టైమ్' అయిందంటూ ఏ ద్వారకాకో, సరోవర్‌కో, గోపీకో వెళతాడు. మూసుకొట్టే ప్రాంతాలకు ఆఫీసు కొస్తాడు. ఆ పైన ఇతర సెక్షన్లలో వుండే వాళ్ల దగ్గరకు వెళతాడు— సిఫార్సులకో, బాతాఖానీ కోసమో.

ఆనందరావు సందడి మనిషి. ఎప్పుడూ తన చుట్టూ ఇద్దరు ముగ్గుర్ని వెంటవేసుకొని తిరుగుతూ వుంటాడు. పైపెచ్చు ఒక రకంగా తేనెటీగలాంటివాడు. తియ్యగా మాట్లాడతాడు. అవసరమొస్తే తేనెటీగలాగ కాటు వేస్తాడు. పేరుకు కిందితరగతి గుమాస్తాయే అయినా, పై తరగతి అఫీసరువరకూ పలుకుబడి మెండుగా గలవాడు. కాలేజీ లెక్చరర్ల బదిలీలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల మంజూర్లు, పాఠశాలల గ్రాంటులు మొదలైన విషయాల్లో ఆనందరావును ఆశ్రయించి పనులు నెరవేర్చుకొనేవాళ్లు ఎంతోమంది వున్నారు. తాను చేసిన పనులకు తృణమో, ఫలమో స్వీకరించటం; అందులో కొంత శాతం పై అధి

# అలసట చేత ఇంట్లో చదవ లేవా?



# గ్లూకోన్-డి ®

ఇది మీరు నమ్మిన గ్లాక్సోజ్-డి యొక్క కొత్త పేరు

## ఆదనపు శక్తి కోసం–అలా అతనికి కావలసినప్పుడు

సేద తీర్చడానికి, చల్లదనానికి శక్తినిచ్చే గ్లూకోన్-డి. గ్లాక్సో కంపెనీ నుంచి వచ్చిన విటమిన్-డి మరియు కాల్షియం ఫాస్ఫేటులతో బలపరచబడిన అసలైన గ్లూకోజ్ పౌడరు. దాన్ని ఏ పానీయంలోనైనా సరే కలపండి–పళ్లరసం, పాలు, టీ, కాఫీ, నీరు. లేకపోతే దేనితో కలపకుండా అలానే తీసుకోండి. శక్తి అలా ఉరకలు వేస్తూవచ్చే అనుభూతిని పొందండి.




అందరికీ పరిచయమున్న అదే ఆకుపచ్చ ప్యాక్‌లో దొరుకుతుంది.

MTB-GLL-7200-TC

**గ్లూకోన్-డి** ® నమ్మకంగా తిరిగి శక్తి నిచ్చే **గ్లాక్సో** వారి తయారీ

కార్లకు సమర్పించడం అతని జీవిత విధానం. అందుచేతనే ఆనందరావు వ్యవహారం మూడుపువ్వులూ ఆరుకాయలుగా వుంది మరి.

ఒకరోజు ఆనందరావు సెలవుపెట్టాడు జ్వరం వచ్చిందన్న సాకుతో. పన్నెండు గంటలకు అయోమయరావుకు ఫోన్‌చేసి, తన టేబుల్‌మీద వున్న స్కాలర్‌షిప్‌ల ఫైలు తీసుకొని, అందులో టి. లక్ష్మణరావు అనే విద్యార్థికి స్కాలర్‌షిప్ మంజూరుకు ప్రపోజల్ పెట్టి సాయంకాలానికి మంజూరు చేయించాల్సిందిగా ప్రాధేయపడ్డాడు. జాలిపేగు గల అయోమయరావు ఫైలు తీసుకొని పి. లక్ష్మణరావు అనే విద్యార్థికి స్కాలర్‌షిప్ మంజూరుకు ప్రపోజల్ పెట్టాడు. ఆ ప్రతిపాదనకు సెక్షన్ ఆఫీసరు, అసిస్టెంటు డైరెక్టరు, డిప్యూటీ డైరెక్టరు, జాయింట్ డైరెక్టరు అందరూ సంతకాలు పెట్టారు. స్కాలర్‌షిప్ మంజూరైంది. ఒక స్కూలులో ఆ మొత్తాన్ని తొమ్మిదో తరగతి చదువుతున్న పి. లక్ష్మణరావుకు ఇవ్వడం జరిగింది. కాని అసలు ఆ స్కాలర్‌షిప్ టి. లక్ష్మణరావుకు చెందాల్సింది. పి. లక్ష్మణరావు అనే విద్యార్థి ఒక భూస్వామి కొడుకు. టి. లక్ష్మణరావు అనే విద్యార్థి సెంటు పొలంలేని అసామి కొడుకు. టి. లక్ష్మణరావు ఫిర్యాదు చేయగా డొంకంతా కదిలి అసలు విషయం బయటపడింది. 'టి'కు మారుగా తనకి ఫోనులో వినపడ్డ 'పి' అని అయోమయరావు వ్రాయడంతో ఒకరికి బదులు మరొకరికి స్కాలర్‌షిప్ మొత్తం చెల్లించబడింది. డిపార్టమెంటల్ ఎంక్వయిరీ జరగ్గా, తాను సెలవులో ఉన్నానని ఆనందరావు తప్పించుకున్నాడు. పొరపాటు తనదేనని అయోమయరావు ఒప్పుకున్నాడు. ఫలితంగా అయోమయరావుకు ఒక సంవత్సరం ఇంక్రిమెంటు ఆగిపోయింది. ఆనందరావుకు ఆ సంవత్సరం మామూలుగానే ఇంక్రిమెంటు వచ్చింది.

అది జరిగిన పదిరోజులకు ఆనందరావు 'బ్లూ బార్'లో కుతికె మేరకు విస్కీ తాగి, స్కూటర్‌మీద గాలిలో వస్తూండగా, ఎదురుగా వస్తూన్న లారీ రెండులైట్లనూ రెండు స్కూటర్లుగా భావించి, మధ్యలోకి తన స్కూటరు పోనివ్వగా, పెద్ద యాక్సిడెంట్ అయింది. ఆ దెబ్బతో మూడు నెలలు సెలవు పెట్టాల్సివచ్చింది.

ఆనందరావు సెలవు కాలంలో ఆనందరావు డస్కు పని అయోమయరావుకు తాత్కాలికంగా బదిలీ అయింది. ఆ పని చేయడానికి అయోమయరావు మూగజీవిలా అంగీకరించాడు.

*ప్రభుత్వంలో పనిచేసేవాడికి పని ఇంక్రిమెంట్ పనిచేయనివాడికి డబ్బు ఇంక్రిమెంట్.* *